# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## వరలక్ష్మి వ్రతము

వరలక్ష్మి వ్రతాంగ పూజలన్
బహుభంగుల నాచరింపగా
పలురంగుల రంగవల్లికల్
ప్రతి వాకిలి ముందు భాసిలన్
        పిలసిల్లెను పెండ్లి పందిలై
        తెలగాణము నాల్గు దిక్కులన్

తొలి లాంఛనలంపి రత్తవా
రతి వేడుకతోడ ముందుగా
        ఎఱుపంచుల పట్టు చీరెలన్
        పసుపద్దివ గళ్ళ రవికలన్

కళలీనగ కండ్ల కాటుకల్
తిలకంబులు తళుకు లొత్తగాన్
చిఱునవ్వులు సిగ్గు మొగ్గలై
మురిపెంబులు మూట గట్టగా
నడయాడెడు నాగ బాలలో
దిగివచ్చిన దేవకన్యలో
మేదిని జాఱిన మెఱుపు తీగెలో
ధారుణి తగిలిని తారామణులో
చిక్కని యందము పుక్కిలింతలై
అంతల నింతల నలరు చందమున

చెలికత్తెల నామతించుచున్
పొరుగిండ్లను పసుపు పంచుచుర్
రభసింతురు ప్రొద్దు పొడుపులన్
శుభదీక్షల కన్నె సుందరుల్

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుతమయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

పీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ, అడుగడుగునా అద్భుతమయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugu lO kanne pATalu, telugu lO pATalu